# భూటాన్ ప్రధాన మంత్రి భారత్ అధికార పర్యటన పై సంయుక్త ప్రెస్ రిలీస్

జనవరి 18, 2015

భారత ప్రధాన మంత్రి ఆహ్వానం మేరకు , భూటాన్ ప్రధాన మంత్రి హిస్ ఎక్సెలెంసి ల్యోంచెన్ త్షేరింగ్ తోబ్గయ్ 10-18 జనవరి 2015 లలో భారత్ కు అధికార పర్యటన పై విచ్చేసారు. ప్రధాన మంత్రి ఈ పర్యటన లో 11-13 జనవరి లలో అహ్మదాబాద్ , గుజరాత్ పర్యటన, 14-15 జనవరి లలో న్యూ ఢిల్లీ పర్యటన మరియు 16-18 జనవరి 2015 లలో వారణాసి మరియు బొధ్ గయా పర్యటనలు కలిసి వున్నవి.

భూటాన్ ప్రధాన మంత్రి తో పాటు వారి పత్ని ఔమ్ తాషి దొమ , గౌరవనీయులైన విదేశాంగ మంత్రి రింజిన్ దొర్జీ , గౌరవనీయులైన ఆర్థిక వ్యవహారాల మంత్రి నోర్బు వాంగ్ చుక్ మరియు రాయల్ భూటాన్ ప్రభుత్వపు ఉన్నతాధికారులు వచ్చారు.

అహ్మదాబాద్ లో వుండగా , భూటాన్ ప్రధాన మంత్రి వైబ్రెంట్ గుజరాత్ సదస్సు లో పాల్గొన్నారు మరియు గుజరాత్ లో ప్రధాన మంత్రి మోదీ మొదలు పెట్టిన అనేక బాగా విజయవంతమైన ప్రాజెక్టులు అంటే గుజరాత్ అంతర్జాతీయ ఫైనాన్స్ టెక్-సిటి ( GIFT), సోలార్ పార్క్ , కౌశల్ వర్ధన్ కేంద్ర (సామర్ధ్య అభివృద్ధి సంస్థ) , సబర్మతి నది , గరీమా పార్క్ మరియు కిడ్స్ సిటి. ఇంకా , ప్రధాన మంత్రి వాద్ నగర్ లో వున్న బుద్దిస్ట్ స్థలాలను కూడా సందర్శించారు.

11 జనవరి 2015 న , ప్రధాన మంత్రి త్షేరింగ్ తోబ్గయ్ , అనేక ఇతర ప్రముఖులతో కలిసి , వైబ్రెంట్ గుజరాత్ సదస్సు ప్రారంభ సెషన్ లో మాట్లాడారు. సదస్సు ముందు ఈ సదస్సు కొరకై విచ్చేసిన ప్రముఖులకు భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఏర్పాటు చేసిన బ్రేక్ ఫాస్ట్ సమావేశము జరిగింది. విచ్చేసిన ప్రముఖులకు ప్రధాన మంత్రి శ్రీ మోదీ మధ్యాహ్న భోజన ఆతిధ్యము కూడా ఇచ్చారు.

10 జనవరి 2015 మధ్యాహ్నము , ప్రధాన మంత్రి త్షేరింగ్ తోబ్గయ్ ప్రధాన మంత్రి శ్రీ మోదీ ని కలిసి ద్వైపాక్షిక సంబంధాల పై మరియు పరస్పర ఆసక్తి కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలపై విస్తృత చర్చలు జరిపారు. ఇద్దరు ప్రధాన మంత్రులు భారత్ మరియు భూటాన్ ల మధ్య ప్రస్తుతం వున్న దగ్గరి స్నేహం మరియు అవగాహన పై సంతృప్తి వ్యక్తం చేశారు మరియు తమ సహకారాన్ని మరింత బలపరచాలన్న నిశ్చయాన్ని పునరుద్ఘాటించారు.

జలవిద్యుత్తు రంగము లో సహకారం పరస్పరము లాభకరమని మరియు రెండు దేశాలకు కూడా అది ఉపయోగకరమని ఇద్దరు ప్రధాన మంత్రులు అంగీకరించారు. ఇంటర్-గవర్న్మెంటల్ మాడెల్ లో 2940 MW శక్తి కలిగి వున్న మూడు HEP పనులలో పురోగతిపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వారు ఇంకా 10 ,000 MW కార్యక్రమము మరియు ఈ సందర్భంగా, 2120 MW శక్తి కలిగి వున్న నాలుగు JV-మాడెల్ ప్రాజెక్టుల పై తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

భూటాన్ ప్రధాన మంత్రి  గుజరాత్ ముఖ్య మంత్రి శ్రీమతి ఆనందిబేన్ పటేల్ తో కూడా సమావేశమయ్యారు.  భూటాన్ లో గుజరాత్ నుండి పెట్టుబడులు పెంచటం మరియు ఇతర వ్యాపార సంబంధాలు పెంచటం వంటి అనేక భూటాన్ మరియు గుజరాత్ ల మధ్య సహకార అంశాలు వారు చర్చించారు.

న్యూ ఢిల్లీ లో  , భూటాన్ ప్రధాన మంత్రి  రాష్ట్రపతి భవనమునకు వెళ్ళి భారత రాష్ట్రపతి ని కలిశారు.  ఆయన ఇంకా గృహ మంత్రి , శ్రీ రాజ్ నాథ్ సింగ్ , విదేశాంగ మంత్రి, శ్రీమతి సుష్మా స్వరాజ్, ఆర్థిక మంత్రి శ్రీ అరుణ్ జైట్లీ  , రక్షా మంత్రి , శ్రీ మనోహర్ పరికర్ , విద్యుత్తు మంత్రి శ్రీ పీయూష్ గోయల్, జాతీయ భద్రత సలహాదారుడు , శ్రీ అజిత్ దోవల్ మరియు విదేశాంగ శాఖ కార్యదర్శి, శ్రీమతి సుజాత సింగ్ ను కలిశారు.

సమావేశములన్నీ రెండు దేశాల మధ్య వున్న ప్రత్యేక బంధములోని పరస్పర నమ్మకము     , సహకారము మరియు అవగాహనను ప్రతిబింబిస్తూ స్నేహపూర్వక వాతావరణములో జరిగాయి.

16-18 జనవరి లలో , భూటాన్ ప్రధాన మంత్రి  పవిత్ర స్థలములైన వారణాసి మరియు బోధ్ గయా లను సందర్శించారు.  బోధ్ గయా లో  , భూటాన్ ప్రజలజు నాలుగవ భూటాన్ చక్రవర్తి

హిస్ మేజేస్టి జీగ్మే సింగే వాంగ్ చుక్ గారి 60 వ జన్మదిన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న ఈ ప్రత్యేక సంవత్సరములో , భారత ప్రజల తరఫున భూటాన్ ప్రజలకు బహుమతి గా ఓ బోధి మొక్కను భూటాన్ ప్రధాన మంత్రి కి అందచేశారు.

భూటాన్ ప్రధాన మంత్రి భారత్ పర్యటన ఇరు పక్షాల మధ్య కొనసాగుతున్న ఉన్నత స్థాయి పర్యటనల పరంపర ను బలపరచడమే కాకుండా , ఈ దగ్గరి మిత్రుల మధ్య విస్తృతముగా అభిప్రాయాలు పంచుకొనే అవకాశం ఇచ్చింది. భారత్ మరియు భూటాన్ ల మధ్య వున్న అద్భుతమైన ద్వైపాక్షిక బంధాలను ఈ పర్యటన మరింత బలపరచింది.

బోధ్ గయా

జనవరి 18, 2015